చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



హెచ్‌ఎంటీకాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పట్నం సునీతమహేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: తెలంగాణ ఎక్స్ సర్వీస్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాచారం హెచ్‌ఎంటీకాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఎక్స్ సర్వీస్‌మెన్స్ అసోసియేషన్ వారు దేశ రక్షణలోనే కాకుండా సమాజసేవ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మామిడాల సంతోష్‌రెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, రవీందర్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దేవ, హరిదాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి కృష్ణవేణి యాదవ్



కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన సీనియర్ బీఆర్‌ఎస్ నాయకురాలు, డివిజన్ మాజీ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి యాదవ్ బీజేపీలో చేరారు. శనివారం బీజేపీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉద్యమ నాయకుడు ఈటలకు మద్దతుగా నిలిచేందుకే బీజేపీలో చేరినట్లు కృష్ణవేణి స్పష్టం చేశారు.

బీజేపీ నాయకుల ప్రచారం



గౌతంనగర్: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, ధన్‌రాజ్, నరహరితేజ, గణ, చందు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో ఈటలకు మద్దతుగా ప్రచారం



అల్వాల్: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన కోడలు క్షమిత స్థానిక బీజేపీ నాయకులతో కలిసి అల్వాల్ రాజీవ్ వీకర్ సెక్షన్‌లో ప్రచారం నిర్వహించారు. మూడవసారి నరేంద్రమోడీని ప్రధానిని చేయాలని, అదేవిధంగా మల్కాజిగిరిలో ఈటల రాజేందర్‌ని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీణగౌడ్, కృష్ణారెడ్డి, సంతోష్‌గౌడ్, పరాంకుశం, మాధవ్, శేఖర్, అనిల్‌యాదవ్, లక్ష్మణ్, గణేష్, యశ్వంత్, రామ్మోహన్, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సహజ యోగా సాధనతో ఆరోగ్యం



మాట్లాడుతున్న వైద్యులు

మేడిపల్లి: సహజయోగ ఆవిష్కర్త మాతాజీ నిర్మలాదేవి శతజయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సహజ యోగా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మేడిపల్లిలోని యోగా కేంద్రంలో జాతీయ సహజ యోగా డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుంచి ఆయా రంగాల్లో పనిచేసే వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ.. సహజ యోగా సాధన ద్వారా అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సహజయోగా అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో మూడో రోజు 7 నామినేషన్లు

ఎన్నికల అధికారి గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడవ రోజైన శనివారం ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ప్రజా వెలుగు పార్టీ నుంచి లోగరి రమేష్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి బోయిన దుర్గాప్రసాద్ యాదవ్ నామినేషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పెండ్యాల సాయివరప్రసాద్, పెసరి కాయల పరీక్షిత్ రెడ్డి, కంటే సాయన్న నామినేషన్లు దాఖలు చేశారన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్, డమ్మీ అభ్యర్థి ఈటల జమున తరఫున శనివారం మరో రెండుసెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

ఓటింగ్ పెంచేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు

సాక్షి, మేడ్చల్‌జిల్లా: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పరిధిలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందాల సహాయంతో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్వీప్ సిబ్బంది సమన్వయంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కళాజాత బృందాలు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గతంలో అత్యల్ప ఓటింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రదేశాల్లో స్వయం సహాయక సంఘాలు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ఓటింగ్ శాతం పెంపుపై వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించినట్లు స్వీప్ నోడల్ అధికారి, డీఆర్‌డీఏ పీడీ సాంబశివరావు తెలిపారు. దండెపెల్లి శ్రీనివాస్ సాంస్కృతిక సారథి కళాజాత బృందాలు ఓటింగ్ శాతం పెంపు కోసం పలు కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలను చైతన్యపరిచినట్లు పేర్కొన్నారు.

మూసేస్తున్నారు..

అధికారులు సహకరిస్తున్నారు..

- 100 ఫీట్ల నుంచి 15 ఫీట్లకు ఉప్పల్ నాలా
- ఇప్పటికే అధికారులకు ఎన్నో ఫిర్యాదులు
- స్పందించకుండా అధికారుల నిర్లక్ష్యం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉప్పల్‌వాసులు



15 ఫీట్లకు చేరుకున్న ఉప్పల్ ప్రధాన నాలా

ఉప్పల్: కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్లు ఉప్పల్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని చెరువులు చిన్న, పెద్ద నాలాలు రోజుకు కొంత కనుమరుగవుతున్నాయి. మరికొద్ది రోజుల్లో వాటిని పేపర్లపైనే చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అన్ని విభాగాల అధికారులు ఎన్నికల హడావుడిలో మునిగిపోవడంతో కబ్జాదారులకు కలిసొచ్చింది. భూముల విలువ పెరుగుతున్న సందర్భంగా ఇలా ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు కబ్జాదారులకు కాసులు కురిపిస్తున్నాయి. పట్టేదారుల మాటున గుంట భూమి ఉంటే ఎకరాలకు ఎకరాలుగా కబ్జా చేస్తూ అధికారులకు సవాలు విసురుతున్నారు. ఉప్పల్ హైకోర్టు కాలనీ నుంచి ఉప్పల్ నల్లచెరువు వరకు దాదాపు ఐదు కిలోమీటర్ల మేర ఇరిగేషన్ నాలా విస్తరించి ఉంది.

300 గజాల స్థలంలో యథేచ్ఛగా నిర్మాణం

రికార్డుల ప్రకారం ఈ నాలా వెడల్పు వంద ఫీట్లు. నాలాకు ఇరువైపులా మూడు మీటర్ల మేర బఫర్ విస్తరించి ఉండాలి. నాలా వెంట ఆనవాళ్లు అక్కడక్కడా ఇప్పటికీ సజీవంగానే ఉండటం విశేషం. కానీ ప్రస్తుతం ఈ నాలా కబ్జాలకు గురై 15 ఫీట్లు కూడా లేదు. రాత్రి వేళలో మట్టిపోసి మరీ రోజుకు కొంత పూడుస్తున్నారు. 100 గజాల స్థలం ఉంటే నాలాను పూడ్చి దాదాపు 300ల గజాల స్థలంలో యథేచ్ఛగా నిర్మాణం చేపడుతున్నారు. మొక్కుబడిగా అక్కడ అక్కడా జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు ఫెన్సింగ్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం రూ.కోట్లు ఖర్చు చేసి పూడిక పనులు చేపడుతుంటారు. అయినా కబ్జాల విషయంలో ఏ అధికారి కూడా చలించకపోవడం శోచనీయం. ఫిర్యాదులు అందినా కూడా ఇరిగేషన్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, ఉప్పల్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

ఉప్పల్ హిందూ దిన పత్రిక జెన్ ప్యాక్ రోడ్డులో పారుతున్న మంజీరా నీరు



జలమండలి.. ఇదేం దుస్థితి..?

- రిజర్వాయర్‌కు వెళ్లే పైప్‌లైన్‌కు లీకేజీ
- 25 రోజులుగా తాగు నీరు వృథా
- జలమండలి కార్యాలయానికి దగ్గర్లోనే..
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఉప్పల్: అసలే ఎండాకాలం ఆపై నీరు లభ్యం కాకపోవడంతో చాలా బస్తీలు, కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్ల కోసం డబ్బులు చెల్లించి రోజుల తరబడి వేచిచూస్తున్నారు. స్థానిక ప్రజలు ఇలా నిత్యం అనేక ఇబ్బందులు పడుతుండగా నీరు వృథా అవుతున్నా జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదు. 'జలం–జీవం' ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టు అనే నీతులు నిత్యం చెప్పే జలమండలి అధికారులు ఇలా రోజుల తరబడి నీరు వృథా అవుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ వెలుగుట్ట రిజర్వాయర్ కిందనే డీజీఎం కార్యాలయం, దాని పక్కనే జెన్‌ప్యాక్ రోడ్డు లో 25 రోజులుగా రిజర్వాయర్‌కు వెళ్లే 600 ఎంఎం డయా పైప్‌లైన్‌కు చిల్లుపడి నిత్యం వేలాది గ్యాలన్ల నీరు వృథా అవుతోంది. మొదటి నుంచి అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారే తప్ప మరమ్మతులు చేపట్టేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. జలమండలి డీజీఎం కార్యాలయానికి సమీపంలోనే ఈ దుస్థితి ఉండగా.. నిత్యం అధికారులు ఈ దారి మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. అయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ ఆంగ్ల దినపత్రిక కార్యాలయంలోకి నిత్యం నీరు వరదలా పారుతోంది. దీంతో అక్కడి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

లీకేజీని అరికడతాం: డీజీఎం రజనీకాంత్‌రెడ్డి

వెలుగుట్టు ప్రధాన రిజ్వాయర్‌కు వచ్చే 600 డయా పైపులు కావడం వల్లే వెంటనే మరమ్మతులు చేయలేకపోయాం. 20 ఫీట్ల లోతులో ఉండటంతో ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాల్సి వచ్చింది. వెంటనే పనులు ప్రారంభిస్తాం. నీటి లీకేజీని అరికడతాం.

బీఆర్‌ఎస్‌కు ఎప్పటికీ ఆదరణ తగ్గదు



మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: బీఆర్‌ఎస్ ఉద్యమ పార్టీ.. ఎప్పుడూ దానికి ఆదరణ పెరుగుతూనే ఉంటుందని, ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు ఉప్పల్ గణేష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్– మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరిలో భారీ మెజార్టీతో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంట్ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేసి బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రచారం చేయాలని సూచించారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి నాయకుడు అదే విధంగా కష్టపడి పనిచేసి పార్టీ ప్రతిష్ట కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జహంగీర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్, మేకల మధుసూదన్‌రెడ్డి, ఆకుల మహేందర్, మేకల హనుమంతరెడ్డి, శ్రీనివాస్, రాణిరెడ్డి, అన్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం



నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి, రాగిడి రజనీరెడ్డి

మల్లాపూర్: బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి రాగిడి రజనీరెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ శనివారం ఎరుకల బస్తీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మేకల ముత్యంరెడ్డి, మేడల జ్యోతిమల్లిఖార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభం

ఘట్‌కేసర్: కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ సీనియర్ నాయకుడు ముల్లి జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్స్‌ను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, చైర్మన్ ముల్లి పావని, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి, కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మామిండ్ల ముత్యాల్, మచ్చేందర్‌రెడ్డి, సాయికిరణ్, చందు, ఉల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'ది ఎస్ కోడ్' పుస్తకావిష్కరణ

ఘట్‌కేసర్: వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీకి చెందిన ఆంగ్ల భాషా విభాగం ఎల్‌టై చాప్టర్ ఆధ్వర్యంలో ప్రణీత్ తెమిడి రచించిన 'ది ఎస్ కోడ్' పుస్తకాన్ని యూనివర్సిటీ సీఈఓ నీలిమ శనివారం ఆవిష్కరించారు. యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వక్త ఆకెళ్ల రాఘవేంద్ర పాల్గొని మొదటి ప్రతిని అందుకున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డా.జీవీఎస్ అనంతలక్ష్మి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వక్తలు డా.విజయ్‌కుమార్, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ డా.శ్రీనివాసరావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డా.మద్ది శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీఏపై చర్యలు తీసుకోవాలి



ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద ఆందోళన చేస్తున్న రాష్ట్ర యువజన సంఘాల ఐకాస ప్రతినిధులు

ఉప్పల్: ఐపీఎల్ టికెట్ల జారీలో పారదర్శకత లేకుండా క్రీడాస్ఫూర్తిని దెబ్బతీస్తున్న హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్, సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్ రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు హెచ్‌సీఏ తీరును నిరసిస్తూ ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఆవరణలో స్టేడియం ఎదుట శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల ప్రతినిధులు వలిఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, కోటా రమేష్, సత్యప్రసాద్ మాట్లాడుతూ కనీసం అధికారులకు వినతి పత్రం అందజేసేందుకు కూడా అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల విక్రయాల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, పేటీఎంలో పెట్టినట్లే పెట్టి విక్రయాలను నిలిపివేసి బ్లాక్ మార్కెట్‌లోకి తరలిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌ను తిలకించడానికి వేలాది మంది అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తారని, అటువంటి ప్రజాధరణ ఉన్న క్రికెట్ ఆటను తిలకించే అవకాశం లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. టికెట్ల విక్రయం అంశాలను పబ్లిక్ డొమైన్‌లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఐకాస ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పిలుపునిచ్చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వార్డు సెక్షన్ అధికారి నారాయణకు అందజేశారు.

హిజ్రాల హల్‌చల్

కుషాయిగూడ: గృహప్రవేశం జరుగుతున్న ఓ ఇంటి వద్ద హిజ్రాలు హల్‌చల్ చేశారు. పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయడంతో తప్పని పరిస్థితుల్లో వందకు కాల్ చేసిన ఘటన చర్లపల్లి డివిజన్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఓ కాలనీలో నూతన గృహప్రవేశం చేశారు. విషయం తెలిసిన హిజ్రాలు శనివారం ఉదయం ఇంటి వద్దకు చేరుకొని యజమానిని డబ్బులు డిమాండ్ చేయడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో హిజ్రాల వేధింపులు తాళలేక డయల్ 100కు కాల్ చేశారు. దీంతో కుషాయిగూడ పెట్రోలింగ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇది సరైన పద్ధతి కాదని, వారు సంతోషంగా ఎంత ఇస్తే అంత తీసుకొని వెళ్లాలి కానీ ఇబ్బంది పెట్టొద్దని కౌన్సిలింగ్ చేశారు. తిరిగి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో ఇంటి యజమాని ఇచ్చిన పారితోషకాన్ని స్వీకరించి క్షమాపణలు చెప్పి వెళ్లిపోయారు.

నృత్యానందం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంగీత విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శన తదితర అంశాలను లక్ష్మీ క్రిష్ణ ప్రియ శిష్య బృందం కళాకారులు ప్రదర్శించి మెప్పించారు. కళాకారులను పలువురి అభినందించారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్

పట్నం సునీత మహేందర్‌రెడ్డి

కుషాయిగూడ: మహిళల సంక్షేమం, రక్షణకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ గ్రౌండ్స్‌లో వాకర్స్‌ను కలిశారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం కుషాయిగూడ హోల్‌సేల్ కూరగాయాల మార్కెట్, కుషాయిగూడ వర్తకసంఘం ప్రతినిధులను కలిశారు.మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, పజ్జూరి పావనిరెడ్డి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, గడ్డం యాదగిరి, సీతారాంరెడ్డి, గోపాల్‌యాదవ్, విఠల్ నాయక్, అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో..

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సునీత మహేందర్‌రెడ్డి హెచ్‌బీకాలనీలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య, కాంగ్రెస్ నేతలు జలగం వెంకటేష్, ఇన్‌చార్జి శ్రావణ్‌రెడ్డి, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, సునీత, సరళ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌బీకాలనీలో రోడ్డు షోలో పట్నం సునీత మహేందర్‌రెడ్డి



గుల్మోర్ గార్డెన్‌లో సమావేశంలో పట్నం సునీతమహేందర్‌రెడ్డి

ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ ఎస్వీనగర్ కాలనీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ సంఘాల సమావేశానికి కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్క ఓటరును కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. అనంతరం దివంగత నెమలి సురేష్ విగ్రహానికి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ గుల్మోర్ గార్డెన్స్ వాసులతో కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నెల రోజులు శ్రమించాలి



మేడ్చల్: ఎన్నికలకు మరో నెల రోజులు ఉండటంతో మేడ్చల్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా శ్రమించాలని బీజేపీ సీనియర్ నాయకుడు నారెడ్డి నందారెడ్డి అన్నారు. పట్టణంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త తమ బూత్ పరిధిలో ఉదయం, సాయంత్రం ప్రతి ఓటరును కలిసి బీజేపీ అభ్యర్థికి ఓటు వేసేలా ప్రచారం చేయాలని సూచించారు. ప్రధాన నాయకులు ప్రచార శైలిని పర్యవేక్షించి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. నాయకులు ప్రతి ఓటరును కలిసే విధంగా ప్రచార వ్యూహాలను రచించి నెల రోజుల పాటు శ్రమించాలన్నారు. సమావేశంలో నాయకులు అంజనేయులు, మురళీధర్‌గుప్తా, ప్రేందాస్, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌రావు, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, హేమలతరెడ్డి, వంశీధర్‌రెడ్డి, కానుకంటి వంశీ, ఈశ్వర్, సామిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.